# శ్రీ వెంకటేశ సమోదేవో! నాస్తి నాస్తి - మహీతలే -



*విశ్వం ఎంత పెద్దదో అంతంత పెద్దస్థాయి గల దేవుళ్ళూ, దేవతలూ మన దేశంలోనే ఉన్నారు. మన భువిపైనే ఉన్నారు. దివి అంత ఎత్తుగల పర్వతాగ్రాలలో ఉన్నారు. నదుల మధ్య ఉన్నారు. సాగరముల మధ్య ఉన్నారు. దుర్భేధ్యమైన కైలాసగిరిని నున్నారు. దశ అవతారులకూ ప్రత్యేకమైన ఆలయాలున్నాయ్. ఎన్ని ఆలయములున్నా, ఏడు కొండల వేంకటేశ్వర ఆలయమునకు సమమైన ఆలయం విశ్వంలోనే లేదు. వేంకటేశ నమోదేవో నాస్తి నాస్తి మహీతలే- అన్నదే మీరెరుగుదురు. బ్రాహ్మీముహూర్తం తెల్లవారి 2 గం॥ల నుంచి సుప్రభాతసేవ నుంచీ స్వామివారి కార్యక్రమ వైభవం తెలుసుకుని పునీతులు కండి.*

## శ్రీవారి దైనందిన కార్యక్రమం

ఈ సందర్భంగా స్వామివారి సేవలు ప్రాతఃకాలం నుంచీ ఏవిధంగా జరుగుతాయో రేఖామాత్రంగానైనా మా పఠితులు తెలుసుకోవడం అవసరం.

ప్రతిరోజూ బ్రాహ్మీ ముహూర్తం (2.30-3.00 గంటలు)లో శ్రీవారికి సుప్రభాత సేవ జరుగుతుంది. ఆ సమయంలోనే 'సన్నిధిగొల్ల' దివిటీ పట్టుకొని ఉత్తర మాఢవీధిలో ఉంటోన్న వైఖానస అర్చకస్వామి ఇంటికి వెళ్తారు. వారు కూడా స్నానసంధ్యాది అనుష్ఠాలన్నీ పూర్తి చేసుకొని 'సన్నిధి గొల్ల' రాక కోసం చూస్తుంటారు. సన్నిధి గొల్ల శ్రీవారి ఆలయానికి విచ్చేయని ఆయన్ను స్వాగతిస్తారు. అప్పుడు అర్చకులు శ్రీవారి బంగారు వాకిలి తెరవడానికి ఉపయోగపడే 'కుంచెకోల' అనే సాధనాన్ని తాళం చెవులను తీసుకొని శ్రీవారిని స్మరిస్తూ, సన్నిధిగొల్లను అనుసరిస్తూ మహాద్వారం వద్దకు చేరుకుంటారు.

- అర్చకస్వాములు మహాద్వారం వద్దకు రాగానే 'నగరా' మండపంలోని నౌబత్‌ఖానా (పెద్ద పలకగంట)ని హెచ్చరికగా మోగిస్తారు.
- ఆ ఘంటానాదం తర్వాతే మహాద్వారాన్ని తెరుస్తారు.
- సన్నిధి గొల్ల వెంట నడుస్తోన్న అర్చకులు ప్రధాన ద్వారదేవతా గణానికి మంత్రపూర్వక ప్రణామాలర్పిస్తూ ఆలయంలో లోపలకి ప్రవేశిస్తారు.
- తమ వద్ద నున్న 'కుంచెకోల'ను, తాళం చెవుల్ని ధ్వజస్తంభం దగ్గరున్న క్షేత్రపాల శిలకు తాకిస్తారు.
- వారు క్షేత్రపాలకులకు, ధ్వజస్తంభానికి నమస్కరించి, ప్రదక్షిణం చేసి వెండివాకిలి దాటి బంగారువాకిలి ముందు శ్రీవారిని స్మరిస్తూ నిలుచుంటారు.
- సన్నిధిగొల్ల అర్చకులను అక్కడే వదలి, శ్రీవారి సన్నిధి వీధిలోని బేడి ఆంజనేయ స్వామి గుడి వద్దనున్న పెద్దజియ్యంగారి మఠానికి వెళ్తారు.
- ఆ సమయానికి జియ్యంగారు కానీ వారి పరిచారకుల్లో ఎవరైనా, ఏకాంగి కాని సిద్ధంగా ఉంటారు. కాబట్టి వారిని తోడ్కొని సన్నిధిగొల్ల ఆలయానికి వెళ్తారు.
- సరిగ్గా ఆ సమయానికి ఆలయ అధికారి పేష్కారు, శ్రీవారి సుప్రభాతాన్ని పఠించే వేదపండితులు... అందరూ బంగారు వాకిలి ముందు సిద్ధంగా ఉంటారు.
- తాళ్ళపాక అన్నమయ్య వంశం వారిలో ఒకరు తంబూరాతో స్వామివారికి మేలుకొలుపు సంకీర్తన పాడడానికి సిద్ధంగా ఉంటారు.
- సుప్రభాత సేవ కోసం రుసుం చెల్లించిన భక్తుల్ని అప్పుడు బంగారు వాకిలి వద్దకు అనుమతిస్తారు. పైన పేర్కొన్న వారందరి ముందు అర్చకులు తమ దగ్గరనున్న 'కుంచెకోల'తో గడియతీసిన తర్వాత తాళం చెవితో గడియకు వేసిన తాళాన్ని తీస్తారు.
- సన్నిధిగొల్ల పేష్కారు వద్దనున్న సీలువేసిన చిన్న సంచిలో ఉన్న తాళం చెవులతో, సీలువేసి ఉన్న మూడు పెద్ద తాళాలను తీస్తారు. తీసే సమయంలో అక్కడున్న అందరికీ చూపించడం ఒక ఆనవాయితీ.
- తాళాలు తీసిన తర్వాత సన్నిధిగొల్ల బంగారు వాకిలి తెరచుకొని దివిటీతో లోనికి ప్రవేశిస్తారు. ఆ తర్వాతే అర్చకులు మధురస్వరంతో "కౌసల్యా సుప్రజా రామా.." అంటూ సుప్రభాతం అందుకుంటూ లోనికి ప్రవేశిస్తారు.
- ఆ తర్వాత మహంతు, మఠం వారు తెచ్చిన 'పాలు, చక్కెర, వెన్న, తాంబూలం' ఉన్న పళ్లెరాన్ని ఏకాంగి అందుకుని లోనికి తీసుకొని వెళ్తారు.
- వారటు లోనికి వెళ్లగానే బంగారు వాకిలిని దగ్గరకు వేస్తారు.
- సుప్రభాతంలో స్తోత్రం, ప్రపత్తి, మంగళా శాసనం పూర్తయిన తర్వాత అన్నమయ్య వంశీయులు భూపాలరాగంలో ఒక మేలుకొలుపు కీర్తన గానం చేస్తారు.
- సన్నిధిగొల్ల వద్దనున్న దివిటీ వెలుగులో అర్చకులందరూ రాములవారి మందిరానికి వేసిన తలుపు తాళాలను తీసి, శయనమండపంలో పానుపుపై ఉన్న భోగ శ్రీనివాసమూర్తికి ప్రదక్షిణంగా సన్నిధికి చేరుకుంటారు.
- దివిటీతో ముందుగా లోపలికి వెళ్ళిన సన్నిధిగొల్ల 'కులశేఖరపడి' వద్ద నిలిచి ఆ వెలుగులో శ్రీవారి దివ్యమంగళమూర్తిని తొలిదర్శనం చేసుకుంటారు.
- ఆ తర్వాతే అర్చకులు, ఏకాంగి 'కులశేఖరపడి' దాటి లోపలకు ప్రవేశిస్తారు.
- తర్వాత సన్నిధిగొల్ల చేతిలోని దివిటీని అందుకుని ఏకాంగి సన్నిధిలోని దీపాలను వెలిగిస్తారు. అర్చకులు శ్రీవారికి పాద నమస్కారం చేస్తారు.
- తర్వాత శయనమండపంలో బంగారుపట్టు పరుపుపై పవళించి ఉన్న భోగశ్రీనివాసమూర్తిని సమీపించి నమస్కరించి చప్పట్లు చరుస్తారు. ఆ విధంగా ఆయన్ని మేల్కొనవలసినదిగా ప్రార్థిస్తారు.
- ఆపైన భోగ శ్రీనివాసమూర్తి విగ్రహాన్ని జీవస్థానంలో...మూలమూర్తి సన్నిధిలో వేంచేపు చేస్తారు.
- ఆనందనిలయంలో కులశేఖరపడి వద్దనున్న తెరవేసి అర్చకులు శ్రీవారికి దంతావధాన, ఆచమనాది అనుష్ఠాన క్రియలను సమర్పిస్తారు.
- మహంతు మఠంవారు తెచ్చిన నవనీతం, పాలు, చక్కెరలను నివేదన చేసి, స్వామివారికి సుగంధ తాంబూలాన్ని సమర్పిస్తారు.
- బంగారు వాకిలి ముంగిట్లో వేదపండితులు (సుప్రభాతం) మంగళాశాసనాన్ని ముగిస్తూ ఉండగా, లోపల అర్చకులు శ్రీవారికి నవనీత హారతి ఇస్తుంటారు. ఆ సమయంలోనే బంగారు వాకిళ్ళు తెరుస్తారు.
- నవనీత హారతి వెలుగుల్లో స్వామి అనంతకోటి దివ్యకాంతులతో దర్శనమిస్తారు.
- అప్పుడు శ్రీవారి పాదాలపై తులసిదళాలు, పుష్పాలు కూడా వుండవు. భక్తులకు ఆపాద మస్తకం స్వామి దివ్యమంగళ విగ్రహ దర్శనం లభిస్తుంది.
- అందుకే ఈ దర్శనాన్ని 'విశ్వరూప దర్శనం' అని భక్తితో పిలుస్తారు.
- 'నవనీత హారతి' అంటే నివేదానంతరం ఇచ్చే కర్పూర హారతిని నవనీత హారతి అని పిలుస్తారు.
- ఈ హారతి తర్వాత అర్చకులు గత రాత్రి బ్రహ్మాది దేవతలు శ్రీవారిని అర్చించడం కోసం మూల సన్నిధిలో ఉంచిన బ్రహ్మతీర్థాన్ని, చందనాన్ని, శఠారిని తాము ముందుగా స్వీకరించి ఆ తర్వాత జియ్యంగారికి, ఏకాంగికి ఇస్తారు. సన్నిధిగొల్లకు కూడా తీర్థం, శఠారితోపాటు నివేదన పళ్ళెంలోని తాంబూలాన్ని అర్చకులు అందజేస్తారు.
- దీని తర్వాత జియ్యంగారు, ఏకాంగి, సన్నిధిగొల్ల బంగారు వాకిలి వెలుపలకు వస్తారు. దేవస్థానం పరిచారకులు లోపలికి వెళ్ళి శ్రీవారి పాన్పును, మంచాన్ని బయటగల 'సబేరా' లోకి తీసుకెళ్తారు.
- సుప్రభాతం పఠించిన వేదపండితులు, అన్నమాచార్య వంశీయులు, మహంతు, మైసూరు సంస్థానం తరపు వారు ఇంకా స్వామివారి కైంకర్యంలో పాల్గొన్న స్థానీయులు స్వామివారి సన్నిధికి వెళ్ళి హారతి, తీర్థం, చందనం, శఠారి మర్యాదలు పొందుతారు. వీరందరికి శ్రీవారికి నివేదించిన చందనం, వెన్న ప్రసాదంగా ఇస్తారు.
- ఆ తర్వాత ఆలయాధికారులు, సర్కారు (దేవస్థానం) వారి హారతి జరిపి, తీర్థచందన నవనీత ప్రసాదము స్వీకరిస్తారు.
- స్వామివారి సుప్రభాత సేవకోసం భక్తులు వరుసగా స్వామివారి సన్నిధికి వెళ్ళి ఆ దివ్యమంగళ మూర్తిని దర్శించి తీర్థం, శఠారులను స్వీకరిస్తారు. ధన్యత నొందామన్న భక్తి భావనతో పునీతులవుతారు. ●

*Lovely Stay at Holy Tirupathi* *The Gateway of Lord Balaji*

**HOTEL MAYURA**

**204, 209, T.P. Area, Tirupati - 517 501 (A.P.)**
**(Opposite Bus Station)**
**Phone : 0877-2225925, 2225251, Fax : 0877-2225911**
**e-mail : mayurahotels.yahoo.co.in, Grams : "MAYURA"**

## కరువు కాటకాల కుప్ప రాయలసీమను ఆంధ్రలో కలపడానికి సాహసించిన

# కల్లూరి సుబ్బారావు



కల్లాకపటం యెరుగని వాడా ఏరువాకా సాగాలో అన్నా ఓరన్నా – అని పాటను కొసరాజు రాఘవయ్య చౌదరిగారు వ్రాసారంటే– కల్లూరి సుబ్బారావుగారిని చూచే వ్రాసారేమో అనుకుంటున్నాను.

ఆనాడు శుభంకరుడైన శంకరుడు విస్తరించిన ఆంధ్రదేశానికి శుభం చేకూరాలని మూడు ప్రాంతాల్లో నెలకొన్న సువిశాల ఆంధ్రదేశాన్ని ఏక దేశం చేయాలనెడి అనుగ్రహ భావనలో ఉన్నాడేయేమో, అక్కడక్కడి ప్రాంత నాయకుల్లో కలుపుకోలు భావాన్ని కల్పించాడు.

మద్రాసు ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న ఆంధ్రా ప్రాంతాలను కలిపితే గానీ,ఉద్యమానికి బలిష్టత చేకూరదని, కోస్తా జిల్లాలతోపాటు రాయలసీమ జిల్లాలను కలుపుకుంటేగానీ, ఆంధ్ర రాష్ట్ర సాధనకు పరిపూర్ణత సిద్ధించదని సంకల్పించిన మొదటి వ్యక్తి, నిష్కళంక దేశభక్తుడూ, కాంగ్రెసువాదియైన కల్లూరి సుబ్బారావుగారి మదిలో మెదిలింది. స్వాతంత్ర్యోద్యమం చురుకుగా ప్రారంభించిన స్వాతంత్ర్యయోధుడు కల్లూరు సుబ్బారావుగారే!

అనంతపురం జిల్లాలోని కల్లూరులో సూరప్ప పుట్టమ్మ దంపతుల కుమారునిగా పుట్టిన సుబ్బారావుగారికి చిన్నతనంలోనే భారతదేశపు బానిసత్వపు సంకెళ్ళు చేదించాలని పన్నెండవ తరగతివరకైనా విద్యాభ్యాసం కొనసాగించకుండా ఉద్యమం లోకి అడుగువేసారు. తరగతుల విద్యకన్నా మిన్నగా లోకవిజ్ఞానం సంపాదించారు. అందుకు తగ్గట్టుగా తన 17వ సంవత్సరంలో ఆనిబిసెంటుగారి ప్రబోదాత్మకపు ఉపన్యాసం వినగానే స్వాంతత్ర్యోద్యమంలో అడుగేసారు. తత్ఫలితంగా బ్రిటిషు ప్రభుత్వం ఆయన్ను అరెస్టు చేసి ఏడు సంవత్సరాల కఠినకారాగార వాస శిక్ష విధించింది. జైలునుంచీ విడుదలైన తరువాత ఆయన తన ఉద్యమాన్ని తీవ్రతరం చేసారు. కాంగ్రెస్ ఉద్యమకర్తగా సుబ్బారావుగారి సత్సీలాన్ని ఉద్యమస్థాయిని గుర్తించి కాంగ్రెసు అధిష్టానం సుబ్బారావుగారిని రాజ్యాంగసభకూ, మద్రాసు శాసనసభకు ఎన్నికయేట్లు చేసారు. శాసనసభ సమావేశాలు జరుగుతున్నపుడే ఆయనకు మద్రాసు నుంచీ ఆంధ్ర జిల్లాలను విడదీసి, రాయలసీమ జిల్లాలను కలిపి ఆంధ్రరాష్ట్రం సిద్ధింపచేయాలనెడి సంకల్పం కలిగింది. కానీ ఇందుకు కొందరు రాయలసీమవారు అంగీకరించలేదు. సుబ్బారావుగారు తన సంకల్పాన్ని విడలేదు. 1937 సంవత్సరం నవంబర్‌లో రాయలసీమలోని ప్రముఖనాయకుడైన పప్పు రామాచార్యులు, కడపకోటిరెడ్డి, హర్విసీతారామరెడ్డి, వెంకటప్ప నాయుడు ప్రభృతులతో కలిసి మద్రాసు మైలాపూర్‌లో ఉన్న దేశోద్ధారక నాగేశ్వరరావు పంతులుగారి సహకారంతో **శ్రీబాగ్,** భవనంలో ఉభయప్రాంత నాయకులూ కలిసి సమావేశమై ఒక ఒడంబడిక చేసుకుని ఏకమయ్యారు. సీమాంధ్ర నాయకుల సమష్టి నాయకత్వంలో ఆంధ్రోద్యమం ఉధృతమయింది. ఎందరో నాయకులు వీరిబాటలో కలిసి ఉద్యమించారు. పొట్టిశ్రీరాములుగారి ఆత్మార్పణం వివిధ ఆంధ్ర ప్రాంతాల్లో మహోద్యమమైంది. నెహ్రూ ప్రభుత్వం అంగీకరించింది. రాజగోపాలచారి ఆంధ్రస్వేదంతో నిర్మింపబడిన మద్రాసు నగరం ఆంధ్రకు చెందకుండా చేసారు. తరువాత కర్నూలు కొత్త రాష్ట్రరాజధానికిగా ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది. రాయలసీమతో ఆంధ్ర జిల్లాలు కలిసి ఆంధ్ర రాష్ట్రం యేర్పడానికి కల్లూరి సుబ్బారావుగారి ఘట్టి కృషి, భగీరథ ప్రయత్నముల కారణంగానే, ఆంధ్ర రాష్ట్రం ఏర్పడటానికి 'బీజం' వేయడం జరిగింది.

1967 సం॥ములో భారత ప్రభుత్వం సుబ్బారావుగారికి పద్మశ్రీ బిరుదమిచ్చి సత్కరించింది. ఆంధ్రా కాంగ్రెసు కాయన ప్రధాన కార్యదర్శిగా సేవలందించారు. అవిరళ కృషిచేసిన సుబ్బారావుగారిని రాయలసీమ సింహం అన్నారు. 1973 సం॥ము డిసెంబర్ 21న దివంగతులైన శ్రీ సుబ్బారావుగారిని ఎంతమంది స్మృతిపథంలో ఉన్నారో తెలియదు కానీ, తెలుగువారికి ఆయన ప్రాతః స్మరణీయుడు. ఆయన గొప్ప రచయిత. జైలులో ఉన్నపుడు రామాయణం, భగవద్గీత, మహాభారతం, భాగవతముల్లో అపార పాండిత్యం సంపాదించిన జ్ఞానయోగి. ఆయనకివే మాకృతజ్ఞతా సుమములు. ●


రాబడిని పెంచే లక్ష్మీ స్వరూపమైన

ధర రూ. 400/- మాత్రమే

**లక్ష్మి గవ్వలు**

Lakshmi Gavvalu



లక్ష్మీ గవ్వలు లక్ష్మీ స్వరూపం. ఇందులో లక్ష్మీదేవి నివాసమై ఉంటుందని పురాణాలు ఉద్ఘాటిస్తున్నాయి. ఓ తెల్లని వస్త్రానికి పసుపు పూసి అందులో ఈ లక్ష్మీ గవ్వలను మూటగట్టి ఇంట్లో పెట్టుకుని పూజిస్తే కుటుంబ సభ్యుల మధ్య అభిప్రాయ బేధాలు తొలగి ఒకరికొకరు సహాయ సహకారాన్ని అందించుకుంటూ ఆనందంగా జీవితాన్ని గడుపుతారు. రాబడి పెరుగుతుంది. అనారోగ్యం తొలగుతుంది. వ్యాపార స్థలంలో పెట్టుకుంటే వ్యాపారం అభివృద్ధి చెందుతుంది. పనివాళ్ళు నుండి మీకు ఎటువంటి ఒత్తిళ్ళుండవు. మీరు కోరిన విధంగా మీపై గౌరవ మర్యాదలతో పనిచేస్తారు. ఉద్యోగస్తులు జేబులో పెట్టుకుంటే తోటి ఉద్యోగస్తులనుండి సమస్యలు రావు. ఈ గవ్వలను తాకి ఏ పని మొదలెట్టినా అది విజయవంతమౌతుంది.

డా॥ముల్లంపల్లి రామలింగ శాస్త్రి

పై పవిత్ర సామగ్రి కావల్సినవారు మాకు ఫోన్ చేసి మీ అడ్రస్ తెలియజేస్తే, పూజ చేసి, పోస్టల్ ఖర్చులు మేమే భరించి వి.పి.పోస్ట్ ద్వారా పంపగలం. మీరు పోస్ట్ మ్యాన్‌కు పైన తెలిపిన అమౌంట్ మాత్రం కట్టి ప్యాకెట్ తీసుకోవచ్చు.

Estd. 1975

:09840259871, 04424837505

BAKTHITODAY PAVITHRA SAAMAGRI PARISODHANA NILAYAM

Balabharathi Nilayam, Post Box No. 2645, New No. 49

Rangarajapuram Main Road, Kodambakkam, Chennai - 600024

www.bakthitoday.blogspot.com ; www.indiamart.com/bakthitoday-pavithra


T&C Apply




## భద్రాద్రి రామయ్యా! నిన్ను ప్రతీ యేటా గోదావరి ముంచెత్తుతూందయా

అదిగో భద్రాద్రి గౌతమి ఇదిగో చూడండి ॥ అదిగో ॥
ముదముతో సీత ముదిత లక్ష్మణుడు
కదసి కొలువగా కలడదె రఘుపతి ॥ అదిగో ॥
చారు స్వర్ణ ప్రాకార గోపుర
ద్వారములతో సుందరమై యుండెడి ॥ అదిగో ॥
అనుపమానమై అతిసుందరమై
తనరు చక్రమది ధగ ధగ మెరిసెడి ॥ అదిగో ॥
కలియుగమందున నిల వైకుంఠము
నలరుచున్నది నయముగ మ్రొక్కుడి ॥ అదిగో ॥
పొన్నల పొగడల పూపొద రిండ్లతో
చెన్ను మీరగను చెలగుచున్నది ॥ అదిగో ॥
శ్రీకరముగ శ్రీరామదాసుని
ప్రాకటముగ బ్రోచే ప్రభువాసము ॥ అదిగో ॥

**రామపాద సాగరం ప్రాజెక్టుతో ఈ బాధ తీరుతుందయ్యా! రామా!**



# తన మరణ సమయాన్ని తనే గణించుకున్న ఘనుడు భమిడిపాటి రాధాకృష్ణ

'కీర్తిశేషులు' నాటకం ద్వారానే రావుగోపాలరావు నటుడుగా లబ్ధప్రతిష్టులయ్యారు. పలు నాటక పరిషత్తుల్లో బహుమతులు గెలుచుకున్నారు. సినీ రంగంలో పలువురికి పేర్లు దిద్ది, వారు ఉజ్జ్వలంగా ప్రకాశించడానికి తోడ్పడ్డారు రాధాకృష్ణ. తమిళంలో కాక్ కెన్నెడీ పేరుని విక్రమ్‌గా రాధాకృష్ణ మార్చిన తరువాతే విక్రమ్ తమిళ, తెలుగు రంగాల్లో సుప్రసిద్ధుడయ్యాడు. భమిడిపాటి రాధాకృష్ణ రచనలు తమిళ, కన్నడ, హిందీ భాషల్లోకి అనువాదం కావడం ద్వారా ఆయన పేరు భేరీలా మోగింది. సంఖ్యాశాస్త్రం, జ్యోతిషశాస్త్రాల మీద కృషిచేస్తూ కొంతకాలంపాటు సినిమా రచనలకు దూరంగా ఉండి ఒక క్యాలెండర్ రూపొందించారు. తాను రూపొందించిన క్యాలెండర్‌ని బట్టి క్రీపూ సంవత్సరాల తిథి, వార నక్షత్రాలను సైతం చాలా సులభంగా తెలుసుకోవచ్చునని చెప్పేవారు.

సినీరంగంలో ప్రవేశించిన నాటకరచయితలు సినీ రంగంలో బిజీ అయ్యాక నాటకరంగంపై శీతకన్ను వేయడం పరిపాటి. ఈ కోవలోకి ఆత్రేయ, డి.వి. నరసరాజు, గణేష్‌పాత్రో, జంధ్యాలతోపాటు రాధాకృష్ణ కూడా వస్తారు. ఆత్రేయ మాత్రం 1988 ప్రాంతంలో మళ్ళీ నాటక రచనవేపు ఏకాగ్రత చూపాలని తలచేవారు. భమిడిపాటి రాధాకృష్ణ అయితే జ్యోతిష, సంఖ్యాశాస్త్రాల మీద ఆసక్తి, సినీ రచనలతో బిజీ వల్ల నాటక రచనకు దూరం అయ్యారు. రంగస్థలం మీద పేరుతెచ్చుకున్నాక, సినీ ప్రముఖులతో పరిచయలయ్యాయి. వారినుంచి ఆహ్వానాలు అందుకున్నారు.

భమిడిపాటి రాధాకృష్ణ రచనతో రూపొందిన బ్రహ్మచారి, కథానాయకుడు, ఆత్మగౌరవం, పొట్టిప్లీడరు, మరపురాని కథ, విచిత్రకుటుంబం, నారీనారీ నడుమ మురారి, పల్లెటూరిబావ, గోవుల గోపన్న, కాలేజీ బుల్లోడు తదితర చిత్రాలు విజయవంతం కావడమేకాక, హత్తుకుపోయే హాస్యరస సంభాషణలతో అలరించాయి.

*తెలుగు చిత్రసీమలో చక్కటి సంభాషణలు అందించినవారిలో భమిడిపాటి రాధాకృష్ణ ఒకరు. రాధాకృష్ణ తొలుత నాటకరంగ రచయితగా సుప్రసిద్ధులై తరువాత చిత్రరంగ ప్రవేశం చేసి 150 చిత్రాలకు పైగా కథ, సంభాషణలు సమకూర్చారు. స్క్రీన్‌ప్లే రాయటంలోనూ ఆయన సిద్ధహస్తులు. సంఖ్యాశాస్త్రం, జోతిష్యశాస్త్రాల్లోనూ విశేష కృషి చేసారు. తన మరణతేదీ టైమును డైరీలో వ్రాసి పెట్టుకుని, అదే రోజు అదే సమయానికి పోవడం! తన మరణ సమయ చీటీని ముందుగా తానే వ్రాసుకున్నారు.*

## తన మరణ చీటిని తానే వ్రాసుకున్న కవిబ్రహ్మ భమిడిపాటి!

రాధాకృష్ణ తండ్రి భమిడిపాటి కామేశ్వరరావు పేరొందిన హాస్య రచయిత. అందుశృతిమించిన కృతహాసంగానీ, అతిశయించిన హాస్యంకానీ ఉండేదికాదు. అవన్నిటినీ పుణికి పుచ్చుకున్నాడు రాధాకృష్ణ. నాకు బాగా సన్నిహితుడు. నువ్వు నువ్వు అనే సంబోధించుకునేవారం. మోమున నవ్వు తక్క చీకాకు ఉండెడిదికాదు. ఆయన నోటినుంచి వచ్చే ప్రతి పలుకూ హాస్యపుమిణుకే!

రాధాకృష్ణ తండ్రి కామేశ్వరరావు విశాఖపట్నం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అప్పుడు ఆంధ్ర నాటక కళాపరిషత్ పోటీలు జరుగుతున్నాయ్. ఆ పోటీల్లో రాధాకృష్ణ వ్రాసిన నాటకానికి మొదటి బహుమతి వచ్చింది. ఈ మాట తండ్రి చెవిన వేద్దామని ఆసుపత్రి బెడ్‌మీద నున్న తండ్రికి చెప్పారు. ఆయన సంతోష పడేదిపోయి 'ప్చ్' అని నిట్టూర్చి అయితే నీ నాటకం తరువాత వచ్చినవన్నీ చెత్త అన్నమాట అన్నారుట. ఆ మాట విని నవ్వాపుకోలేకపోయాను. అదీ ఆ తండ్రీకొడుకుల భాషణ చతురత.

కె. విశ్వనాథ్ దర్శకత్వం వహించిన తొలిచిత్రం 'ఆత్మగౌరవం'కి రచన చేయించే విషయంలో ఓ పాత రచయిత, ఓ కొత్త రచయితని కలగలిపితే కొంగొత్తగా వుంటుందని నిర్మాత డి. మధుసూదనరావు ఆలోచించి భమిడిపాటి రాధాకృష్ణను, గొల్లపూడి మారుతీరావుని కలిపి రచింపచేశారు.

రక్తకన్నీరు నాగభూషణం తాను నిర్మించే 'నాటకాల రాయుడు' చిత్రానికి రచయితగా భమిడిపాటి రాధాకృష్ణను ఎంపిక చేసారు. రాధాకృష్ణ మద్రాసు స్వాగత్ హోటల్‌లోని రూమ్‌లో వుంటూ తన సినీ రచనలు కొనసాగించేవారు. రచనా వ్యాసం కొంత పూర్తయ్యాక, అనారోగ్యం, ఇతర సమస్యలు రాధాకృష్ణని చుట్టు ముట్టాయి. అప్పుడు రాధాకృష్ణ సలహా, సూచనలమేరకు గొల్లపూడి మారుతీరావుని రచయితగా నాగభూషణం తన 'నాటకాల రాయుడి'కి తిరిగి ఎంపిక చేసారు. అందువల్ల రాధాకృష్ణ అసంపూర్తిగా వదిలేసిన స్క్రిప్ట్‌ని గొల్లపూడి పూర్తి చేయటం జరిగింది.

1937 వరకు పౌరాణిక నాటకాల మీద ఆధారపడ్డ చిత్రం పరిశ్రమ 1938 గూడవల్లి రామబ్రహ్మం రూపొందించిన 'రైతుబిడ్డ' చిత్రం ద్వారా తెలుగు చలనచిత్రాల కథాగమనం, కథకి ఒక స్ఫూర్తి, బాట ఏర్పడింది. ఆ ప్రేరణతో మాలపిల్ల, వర విక్రయం, ధర్మపత్ని వంటి చిత్రాలు నిర్మించిన నిర్మాతలు, దర్శకులు దాన్ని రాచబాట చేసారు. తెలుగు చిత్రరంగం గర్వించతగ్గ చిత్రాలని సాంఘిక దురాచారాలు రూపుమాపాలనే ఆశయం, ప్రజల మనసుల్ని, చిత్రాల ద్వారా ప్రభావితం చేయాలనే తపన ఆనాటి చిత్రరంగంలో కొట్టొచ్చినట్టుగా ఉండేది' అని భమిడిపాటు రాధాకృష్ణ అనేవారు. అందుకే తాపీ ధర్మారావు, త్రిపురనేని గోపీచంద్, కొడవటిగంటి కుటుంబరావు చక్రపాణి ప్రభృతులు సినీ రచనల్లో ప్రయోగాలు చేసి అద్భుతమైన ఫలితాలు సాధించారు. ముందుతరం సినీ కథారచయితలకు మార్గదర్శకులయ్యారు. రానురాను హీరోల రాజ్యం వచ్చాక వారి కనువుగా కథలు వ్రాయదానికి ఇమడలేక పోయారు. ●

SRI RAJARAJESWARI JEWELLERY
The Oldest Jewellery Shop in Pondy Bazaar
81, Pondy Bazar, T. Nagar, Chennai - 600 017.
Phones : 28152387, 28154653
The Purest Treasurer Mortal Times
Afford is Spotless Reputation



# శ్రీ భగవద్గీతా మకరందం!



శ్రీ విద్యాప్రకాశానందగిరి స్వాములవారు

83

## పదమూడవ అధ్యాయము - క్షేత్రక్షేత్రజ్ఞ విభాగయోగము

**24. య ఏవం వేత్తి పురుషం ప్రకృతిం చ గుణైః సహ**
**సర్వథా వర్తమానోఽపి న స భూయోఽభిజాయతే.**

**వ్యాఖ్య :-** మఱల జన్మనుబొందకుండుటకు అనగా మోక్షప్రాప్తికి ఉపాయమేమియో ఇచట సెలవిచ్చుచున్నారు. పురుషుడు (ఆత్మ) యెట్టివాడు? ప్రకృతి యెట్టిది? అను నీప్రకారముగ ఆత్మనాత్మ విచారణా సమర్థుడైయుండు మనుజుడు, దృక్, దృశ్యములను బాగుగ వివేచించి చూడగలడు. కాబట్టి అట్టి విచారణాశీలుడు త్రిగుణాత్మకమై, బంధజనకమై, దుఃఖప్రదమైనట్టి ప్రకృతిని ఆశ్రయింపక గుణరహితమై, బంధచ్ఛిదమై, పరమానందరూపమైనట్టి పురుషునే (ఆత్మనే) ఆశ్రయించును. కావున ఆతడిక జన్మింపడు, ముక్తుడేయగును. ఏలయనగా ప్రకృతి, పురుషుల జ్ఞానము కలవాడు, అనాత్మను, అనగా దృశ్యమును, ప్రకృతిని తనకంటే (పురుషునికంటె) వేఱుగజూచుచు అద్దానితో సంగము (కలయిక) లేకుండును. కనుకనే అట్టివాడు ముక్తుడై మఱల జన్మింపడని వచింపబడినది.

*'సర్వథా వర్తమానోఽపి'*- అట్టివాడు ఎట్లున్నప్పటికిని- అని చెప్పుటచే సమాధినిష్ఠుడైయున్నను, లేక లోకమున (ప్రజోపకార) కార్యములను జేయుచున్నను, బ్రహ్మచర్యాదిరూపమగు ఏ ఆశ్రమమందున్నను, మఱల జన్మింపడని భావము. అతడెట్లు వర్తించినను సర్వథా ముక్తుడేయగును. అయితే 'ఎట్లు వర్తించినను' అనుదానికి అర్థము 'నిషిద్ధాచరణ గలిగియుండినప్పటికిని' అని యెవరును భావింపరాదు. ఏలయనిన నిషిద్ధాచరణగలవాడు ఆత్మానాత్మవివేకి యెన్నటికిని కానేరడు. మఱియు వివేకియగువాడు నిషిద్ధకృత్యముల నెన్నటికిని చేయనూ చేయడు. కావున ఇట్టి వాక్యముల యర్థమును గ్రహించుటయందు బహుజాగరూకుడై యుండవలెను.

**25. ధ్యానేనాత్మని పశ్యన్తి కేచిదాత్మానమాత్మనా**
**అన్యే సాంఖ్యేన యోగేన కర్మయోగేన చాపరే.**

**వ్యాఖ్య :-** జనులు వారివారి యంతఃకరణము ననుసరించి భిన్నభిన్న సంస్కారములు గలిగియుందురు. అట్టి సంస్కారముల కనుగుణ్యముగనే వారు భగవంతుని గూర్చి ప్రయత్నించుదురు. కొందఱు ధ్యానమందు, కొందఱు భక్తియందు, కొందరు జ్ఞానమందు, కొందఱు కర్మయందు ఇష్టము గలిగియుందురు. ఏ మార్గము ననుసరించినను శుద్ధచిత్తముతోగూడి ప్రయత్నించినయెడల భగవానుని సాక్షాత్కరింప గలరని యిట వచింపబడినది. అన్నియు ఒకే లక్ష్యమును పొందింపజేయుటవలన అన్ని మార్గములును సమానములే యగును. వారివారి మనస్తత్త్వము ననుసరించి ఆ యా మార్గములననుసరించుటకు సర్వులు స్వతంత్రులై యున్నారనియు ఈ శ్లోకము ద్వారా మఱియు రాబోవు శ్లోకముల ద్వారా స్పష్టము చేయబడినది.

ఇచట ధ్యానయోగము, సాంఖ్యయోగము (జ్ఞానయోగము), కర్మయోగము అను మూడు యోగములు చెప్పబడినవి. భక్తియోగము ధ్యానయోగమందంతర్భూతమై యుండుటచే నిట ప్రత్యేకముగ చెప్పలేదు.

*'పశ్యన్తి'*- చూచుచున్నారు అని చెప్పుటవలన, భగవంతుడు ఒక పరోక్షవస్తువు కాదని ప్రత్యక్షముగ జనులాతనిని గాంచగలరనియు, అనుభూత మొనర్చుకొన గలరనియు విదితమగుచున్నది. కావున ఇక దైవప్రాప్తి విషయమై జనులు సందేహింప నవసరములేదు. మఱియు దేవుడున్నాడా లేడా యను సంశయమునకు ఇక తావు లేదు. ఏలయనిన 'నీవు దేవుని చూడగలవు; మహాత్ములు ధ్యానాదులచే ఆ ప్రకారము చూచుచున్నారు' అని శ్రీకృష్ణమూర్తి అసందిగ్ధముగ చెప్పివైచిరి.

*'ఆత్మని'* - *'తనయందే'* అని పేర్కొనుటవలన పరమాత్మ యెచటనోకాదు, తన యందే పొందబడుచున్నాడని వ్యక్తమగుచున్నది. దీనిచే భగవంతుని అతిసమీపత్వము వెల్లడియగుచున్నది. తన హృదయమందే పరమాత్మ కలడని చెప్పుటచే ఆతనికై యితరత్ర వెతకుయత్నములను క్రమముగ తగ్గించుకొని మనుజుడు హృదయ సంశోధనమునకై గడంగవలసియుండును. మఱియు *'ఆత్మనా'* అని వచించుటచే ఏ మార్గము ననుసరించినను శుద్ధచిత్తమొకటియే తనయందున్న ఆత్మరూపమును పొందుటకై ఏకైక సాధనమని గ్రహించవలెను. అదియొకటియే మోక్షద్వారమును తెరచుటకు తాళపుచెవియై యున్నది. కావున మోక్షసాధనము వారివారి చేతులలోనే యున్నది. తమ మనస్సును తాము శుద్ధము చేసికొని, సంస్కరించుకొని పరమాత్మ వైపునకు అగ్రసరులగుటయే ముక్తిసాధనము.


సామాన్యముగ కొందఱు కర్మయోగమును తక్కువగను, జ్ఞానయోగమును అధికముగను చెప్పుకొనుచుందురు. కాని భగవాను డిచట కర్మయోగమునకు జ్ఞానధ్యానయోగములతో సరిసమానస్థాయి నొసంగి గౌరవించిరి. ఏలయనని నిష్కామ కర్మయోగము చిత్తశుద్ధిద్వారా జ్ఞానావిర్భావమునకు హేతుభూతమై జ్ఞానయోగ ఫలమగు భగవత్సాక్షాత్కారమును కలుగజేయుచున్నది.

**26. అన్యే త్వేవ మజానన్తః శ్రుత్వాఽన్యేభ్య ఉపాసతే**
**తేఽపి చాతితరన్త్యేవ మృత్యుం శ్రుతిపరాయణాః**

**వ్యాఖ్య :-** ధ్యానజ్ఞానాది యోగములను గూర్చిన తత్త్వమును తెలిసికొనజాలని వారు శ్రద్ధతో గూడుకొని అనుభవజ్ఞులగు ఇతరులవలన విని తద్రీతి యనుష్ఠించినచో వారున్ను పైవారివలె మృత్యురూప సంసారమును దాటివేయగలరని ఇట చెప్పబడినది. *'అజానన్తః'* అని చెప్పుటచే యోగపరిజ్ఞానము, విద్య, పాండిత్యము లేకున్నను శ్రద్ధ, భక్తి, అనుష్ఠానములచే సంసారసముద్రమును దాటివేయవచ్చునని స్పష్టమగుచున్నది. వైద్యశాస్త్రపరిజ్ఞానము లేకున్నను వైద్యుడిచ్చిన మందును శ్రద్ధావిశ్వాసములతో సేవించినచో రోగము నెమ్మదించునుగదా! వైద్యుడైనను తనకు రోగము వచ్చినచో ఆ ప్రకారము సేవించిననే రోగముపశమించును. కాబట్టి ఎవరికైనను అనుష్ఠానము ముఖ్యము. కనుకనే *'ఉపాసతే'* అను పదముకూడ చేర్చబడెను. కేవలము విద్య, కేవలము శ్రవణముకూడ చాలదు. ఆ రెండింటిలో అనుష్ఠానము కూడ చేరవలెను. అయితే తత్త్వపరిజ్ఞానము, విద్యలేకుండుటకంటె వానిని కలిగియుండుటయే శ్రేష్ఠము. ఒకవేళ ఏ కారణము చేతనైన అట్టివిద్య కలిగియుండని పక్షమున, ఇతరుల వలన దైవధర్మములను, పరమార్థసత్యములను వినియైనను అనుష్ఠించి తరించవచ్చుననియే యిట తెలుపబడినదని గ్రహించవలెను. కాబట్టి శాస్త్రపరిజ్ఞానము, విద్య ఏ కారణముచేనైన సముపార్జించకనున్నవారు చదువురానివారు దిగులుపడి కూర్చొనక మహనీయులవలన ఆధ్యాత్మిక రహస్యములను శ్రవణముచేసి వానిని చక్కగ ఆచరణయందుంచుకొని తరించవచ్చును. తక్కినవారివలె వీరున్ను సంసారదుఃఖమును దాటివేయగలరు. *'అతితరన్త్యేవ'* అని చెప్పుటవలన తప్పక దాటగలరని స్పష్టపఱుపబడినది.

*'మృత్యుమ్'*- 'సంసారబంధమును' దాటుదురు అని చెప్పక 'మృత్యువును' దాటుదురు అని ఇట చెప్పబడినది. దీనిని బట్టి ఈ సంసారస్థితి కేవలము మృత్యురూపమై, మృత్యుమయమైయున్నదని ద్యోతకమగుచున్నది. 'మృత్యువును, సంసారస్థితిని' భగవానుడు ఏకార్థవాచకములు (Synonyms) గ వాడెను. ఈ విషయమును సాధకులు గుర్తెఱింగి మృత్యురూపములేయగు ప్రాపంచిక (సాంసారిక) సుఖములను జూచి మురిసిపోక మరణరహిత పరమాత్మతో నైక్యమగుటకే యత్నించవలెను.

*(తరువాయి వచ్చే సంచికలో)*



తన్మయులై పాడడం ఆయనకే చెందుతుంది.

మరో సంగీత సార్వభౌముడు

# నూకల అస్తమయం

శ్రీపాద పినాకపాణి వెంటే శ్రీపాదం చేరారు!!



నూకల చిన సత్యనారాయణను లతామంగేష్కర్‌కు పరిచయం చేస్తున్న బాలమురళీకృష్ణ



అప్పటి రాష్ట్రపతి ప్రతిభాపాటిల్ నుంచి పద్మభూషణ్ అవార్డును అందుకుంటున్న నూకల



నూకల చిన సత్యనారాయణ పార్థివ దేహం


సంవత్సరంలోగా ఇద్దరు సంగీత విద్వణ్ముల‌ను పోగొట్టుకున్నాం. వారిరువురూ గురుశిష్యులు కావడం, వారికి సములైన సంగీత విద్వాంసులు లేకపోవడం ఆంధ్రదేశం చేసుకున్న దురదృష్టం. ఆ గురుశిష్యుల పరస్పరానురాగంలో సరిసములైనవారు లేరనడం కూడా అక్షఱ సత్యం. దేశ విదేశాల్లో అసంఖ్యాకమైన సంగీత కచ్చేరీలు చేసి, అహో రాగరాజాయనిపించు కున్న సంగీత మేధావి, విద్వాంసుడు నూకల చిన సత్యనారాయణ.

పేరులో 'చిన'యని ఉన్నవారిరువురూ ప్రపంచంలో 'పెద్ద' విద్వాంసులనిపించుకున్నారు. వారిలో వెంపటి చిన సత్యం. నూకల చిన సత్యనారాయణలని చెప్పుకోవాలి. విశ్వవిఖ్యాతిగాంచిన విద్మణులు. వారికి సములు లేరు. ఎందరెందరో తమ వంటి శిష్యులను తయారు చేసారు. వారందరూ దేశవిదేశాల్లో మరి కొందర్ని తయారుచేసి, కర్నాటక సంగీతానికి ఎల్లలేవనిపించారు. కర్ణాటక సంగీత గాయక గాయనీ మణులెల్లరు త్యాగరాజులవారిని ప్రాతః స్మరణం చేసుకొంటుండాలి. నూకల సత్యనారాయణగారి గురువైన శ్రీపాద పినాకపాణిగారు పూర్ణ సంగీత పురుషుడని చెప్పాలి. వారు నూరు సంవత్సరాలు బ్రతికారు. తుదిశ్వాసనందు కూడా సంగీత స్వరమే వినిపించింది. గురువుగారితో నూకల వారెన్నో రాగాలను సృష్టించారు. ఉత్తరాది సంగీత విద్మణుల మన్ననలు పొందారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచీ, ప్రభుత్వేతర సంస్థల్నుంచీ ఎన్నో బిరుదములు, సత్కారములందుకున్నారు. అన్నమయ్య కీర్తనలకు స్వరములు కట్టి ఎంతో ప్రాచుర్యం తెచ్చారు. వీరి సతీమణి శేషమ్మ సంగీతంలోని సప్తస్వరాల్లా వీరికి నలుగురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు. కుమారుల్లో కామేశ్వరరావు, శ్రీనాథ, కుమార్తె అపర్ణ అమెరికాలో ఉంటున్నారు. సంతానం కన్నా శిష్యసంతానంపైనే సత్యనారాయణ గారికి అమిత ప్రేమ. ఓ సంగీత తార భువినుంచీ దివికేగడం సంగీత ప్రపంచానికి తీరని లోటు. ●

# కవికలం నుంచి వెలువడే సిరా చుక్కలు కావు సింధూర రక్తమైన చుక్కలూ రాల్తాయ్

**కవిత్రయంలోని తిక్కన కలం చక్కని కవితను కురిపించింది. తన్నేలిన ప్రభువును సింహాసనాధిష్ఠున్ని చేసింది.**

కవి తిక్కన సామాన్యుడు కాడు. నెల్లూరుని పాలించిన కాకతీయరాజు మనుమసిద్ధి ఆస్థానకవి. పరిపాలనా చతురితకల అమాత్యుడూ ఆయనే! పూర్వపాటల్లో ఆయన్ను **'కలం తిక్కనా మనవాడోయ్ ఖడ్గతిక్కనా మనవాడోయ్ తెలుగులంటే మనమేనోయ్, త్రిలింగదేశం మనదేనోయ్'** పాడుకుని పరవశించేవారం. మనకున్న బుద్ధిచాతుర్యం, రాజతంత్రజ్ఞత గల కవులు భారతదేశంలోనే లేరు. పిలకపెట్టుకొని శోత్రియంగానే ఉండేవారు. అవసరమైనపుడు కత్తిడాలును పట్టి కదన రంగంలో శత్రువర్గం వారి పిలకలు కోసేవారు. రాజులకు విశ్వాస పాత్రులుగా ఉండేవారు. తిక్కన సోమయాజి ప్రజాక్షేమం కోసం ఎన్నో యాగాలు చేసారు. అందుకే ఆయన్ను సోమయాజి అన్నారు. నెల్లూరు గడ్డపౌరుషం అటువంటిది. ఆ గడ్డపై శౌర్యమూ, సాహిత్యమూ సమపాళ్ళలో చెలువొందింది.



రాజమహేంద్రవరం ప్రభువు రాజరాజనరేంద్రుని ఆస్థాన కవియైన నన్నయ్య భట్టారకుడు ప్రభువు కోరికపై వ్యాస మహాభారతాన్ని ఆంధ్రీకరించడానికి పూనుకున్నాడు. ఆది సభా పర్వాలను పూర్తిగా, అరణ్యపర్వాన్ని కొంతగా రచించారు. తరువాత కొంత కాలానికి ఎఱ్ఱాప్రగడ శేషించిన అరణ్యపర్వం వ్రాయగా, 13వ శతాబ్దికి చెందిన తిక్కనగారు నెల్లూరులోని మనుమసిద్ధుని ఆస్థానంలో కవిగా, మంత్రిగా పనిచేస్తూ మనుమసిద్ధికి అత్యంత శ్రేయోలాభిలాగా ఉంటూ పాలనా వ్యవహారాల్లో చక్కని సూచనలిస్తూన్న కారణంగా మనుమసిద్ధి తిక్కనను 'మామా' అని కూడా పిలిచేవారు. తిక్కన తెనిగీకరించిన 15 పర్వాలు యితరులకు సాధ్యం కాని రీతుల్లో రచించి, శైవులూ, వైష్ణవులు ఆరాధించే హరిహరనాథతత్వాన్ని రమ్యాతిరమ్యంగా రచించారు. సంస్కృతంలో గ్రంథాలు వ్రాసి ఉభయకవితా మిత్రుడుగా పేరుపొందాడు. త్రిలింగ దేశాని కున్నంత గౌరవం యీ కవిత్రాయినికి చెందడం విశేషం.

## రాజకీయ చాకచక్యం

జ్ఞాతులు కొందరు మనుమసిద్ధుని సింహాసనాన్ని అధిష్టించాలని తలపెట్టినపుడు తిక్కనగారు అప్పటి కాకతీయ చక్రవర్తి గణపతిదేవుడను స్వయంగా కలుసుకున్నప్పుడు– గణపతిదేవుడు తిక్కనగారికి బ్రహ్మాండమైన సత్కారం చేసాడు. ఆ నాడు కవులకంతటి గౌర వములుండెడివి.

శ్రీకృష్ణభగవానుడు గీతలో, నాకు గోవులూ, బ్రాహ్మణులే పూజనీయులు. వారిని మరచిననాడు అరిష్టాలు ప్రారంభమవుతాయ్ అన్నారు. గణపతిదేవుడు తిక్కన మహాకవేగాకుండా రాజులను గౌరవించే మనసు కలవాడు. సద్బ్రాహ్మణుడు ప్రజల కోసం యజ్ఞాలు చేసి దేశ సుభిక్షతను కాపాడినవాడు. తిక్కన మాటలకు విలువనిస్తూ, మనమసిద్ధికి నెల్లూరు సింహాసనం తిరిగియిచ్చాడు.

తిక్కనగారు నిర్వచనోత్తరరామాయణం గ్రంథం వ్రాసి మనమసిద్ధికి అంకిత మిచ్చారు. అనేక గ్రంథాలను రచించి కవికులాలంకారుడనిపించుకున్నాడు. అప్పటికీ ఇప్పటికీ ఎప్పటికీ తెలుగువారు గౌరవించవలసిన ప్రాతఃస్మరణ కవులీకవిత్రయం. వివిధ ప్రాంతాలలో పుట్టినసూ మహాభారత గ్రంథమును పూర్తిచేసిన మహనీయ కవులు. ●